ప్రజాశక్తి

మంగళవారం 26 డిసెంబరు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ గుణదల మేరీమాత ఆలయంలో ప్రార్థనల దృశ్యం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
కిక్కిరిసిన గుణదల మేరీమాత ఆలయం

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : ఉమ్మడి కృష్ణాజిల్లాలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనల్లో పాల్గొన్నారు. కొత్త రంగులతో, విద్యుత్ దీపాల కాంతులతో చర్చిలను అలంకరించారు. శాంటక్లాజ్‌లతో సందడి చేశారు. ప్రార్థనలతోపాటు ప్రత్యేకంగా క్రిస్మస్ గీతాలతో చర్చిల పరిసర ప్రాంతాలన్నీ సందడిగా మారాయి. గుణదల మేరిమాత ఆలయం వద్ద క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనా గీతాల కార్యక్రమం ఆకట్టుకుంది. మేరిమాత పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు, హైదరాబాద్ సెయింట్ జాన్స్ రీజనల్ సెమినరీ ప్రొఫెసర్ ఫాదర్ దాసి సురేష్ తదితర గురువులు క్రిస్మస్ సమిష్టి దివ్య పూజాబలిని సమర్పించారు. ఈసందర్భంగా రెక్టర్ యేలేటి జయరాజు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు క్రిస్మస్ మహోత్సవాలను జరుపుకుంటారని తెలిపారు. పేదలు, దీనులు, అభాగ్యుల కోసం క్రీస్తు పరితపించారన్నారు. కరుణ, శాంతి, తాగ్యానికి స్వచ్ఛమైన ప్రేమకు క్రీస్తు ప్రతీక అన్నారు. క్రీస్తు జననం ఈలోకానికి దివ్య సందేశమని పేర్కొన్నారు. అనంతరం కతోలిక గురువులు దివ్యసత్ప్రసాదం అందచేశారు. క్రిస్మస్ వేడుకలను తిలకించడానికి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో క్రైస్తవులు తరలివచ్చారు. విజయవాడ నగరంలో జరిగిన వేడుకల్లో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, ఎపిఐడిసి చైర్‌పర్సన్, కార్పొరేటర్ బండి నాగేంద్రపుణ్యశీల కార్పొరేటర్లు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

మంచు దుప్పటి

కనిపించని దహదారులు ✿అవస్థలు పడ్డ వాహనదారులు

ప్రజాశక్తి - కంచికచర్ల : చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సోమవారం తెల్లవారుజామున పొగమంచు కప్పేసింది. తెల్లవారుజామున 4 నుండి ఉదయం 8 గంటల వరకు తెల్లటి పొగమంచు కప్పేసింది. దీంతో చలికి జనం వణికిపోయారు. రహదారులు సరిగా కనిపించలేదు. దీంతో ఉదయం 8 గంటల వరకు వాహనదారులు తమ ప్రయాణాలను కొద్దిసేపు రద్దు చేసుకున్నారు. పొగమంచు వల్ల కంచికచర్ల మండలం దొనబండ నుండి కీసర వరకు జాతీయ రహదారి రోడ్డు ఎక్కడో కనబడలేదు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు లైట్లు వేసినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో కొందరు తమ వాహనాలను విశ్రాంతి ప్రదేశాల్లో నిలిపివేశారు. కొందరు నిదానంగా వాహనాలు నడిపారు. రహదారులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో డ్రైవర్లు భయాందోళనలకు గురయ్యారు. తెల్లవారుజామున బయటకు వచ్చిన వారికి వర్షంలో తడిసినట్లు దుస్తులు తడిసిపోయాయి. కొందరికి ముక్కులు మూసుకుపోయాయి. ఉదయాన్నే పొలం వెళ్లిన కూలీలు ఇబ్బందులకు గురయ్యారు.

కంచికచర్ల వద్ద ప్రధాన రహదారిని కమ్మేసిన పొగమంచు

పొగమంచు సమయంలో దారి కనిపించకపోతే వాహనాలను విశ్రాంతి ప్రదేశాల్లో నిలిపివేయాలని వాహనదారులకు పోలీసులు సూచించారు. అలానే హైదరాబాద్‌లోనూ వాతావరణం అనుకూలించకపోవటంతో గన్నవరం విమానాశ్రయంలో మూడు విమానాలు అత్యవసరంగా లాండింగ్ అయ్యాయి.

విసిగివేసారిన మున్సిపల్ కార్మికులు

నేటి నుండి సమ్మె సైరన్

ప్రజాశక్తి - విజయవాడ : విసిగి వేశారిన మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అనివార్య పరిస్థితుల్లో కార్మికులు మంగళవారం నుండి సమ్మెకు దిగుతున్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోనూ కార్మికులు సమ్మెను సన్నద్ధమయ్యారు. కార్మికుల వేతనాలు గొర్రె తోక బెత్తెడు అన్నట్లు ఉన్నాయి. కానీ వారిపై పని భారం మాత్రం రెండు రెట్లు పెరిగింది. మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ (ఆప్కాస్) కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పబ్లిక్‌హెల్త్, వెహికల్ డిపో, వాటర్ సప్లై, డ్రైనేజి, పార్క్ సెక్షన్‌ల కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, క్లాప్ ఆటోల డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆప్కాస్ మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్లు, గ్రాట్యూటీ మంజూరు చేయాలని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి, ఒపిఎస్ అమలు చేయాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. అటు రాష్ట్ర స్థాయి, ఇటు స్థానికంగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పలుసార్లు అధికారులతో చర్చలు జరిపినా ఎటువంటి ప్రయోజనం కనిపించలేదని కార్మికులు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు సమ్మెకు (మిగతా 6లో)

సిఐటియు సంపూర్ణ మద్దతు

మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో పెద్దఎత్తున పాల్గొని తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించుకోవాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కృష్ణాజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవి, మాదల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈమేరకు వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతునిస్తుందని పేర్కొన్నారు. యూనియన్ల నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపాలని కోరారు. గత్యంతరం లేక వారు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు (మిగతా 6లో)

ఇచ్చిన హామీలను విస్మరించిన సిఎం జగన్

యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కాశీనాథ్

ప్రభుత్వం కల్పించిన ప్రత్యేక పరిస్థితుల కారణంగా అనివార్యంగా మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లాల్సి వస్తోందని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో సోమవారం యూనియన్ నాయకులతో కలిసి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగర పరిధిలో ఆప్కాస్ పారిశుధ్య కార్మికులు 3,400 మందితోపాటు మాఫింగ్, వాటర్, డ్రైనేజి, పార్కు తదితర విభాగాల్లోని 5 వేల మంది కార్మికులు సమ్మె బాట పడుతున్నారని అన్నారు. పెట్రోల్, గ్యాస్ దగ్గర నుంచి నిత్యావసర వస్తువుల వరకు (మిగతా 6లో)

(వార్తలు లోపలి పేజీల్లో)

విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సుబ్బరావమ్మ, బేబిరాణి, సిహెచ్.నర్సింగరావు,
మచిలీపట్నంలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న అంగన్వాడీలు

పండుగ రోజూ వీడని పట్టు

క్రిస్మస్ కేక్ కట్ చేసి అంగన్వాడీల నిరసన

ముడ అభివృద్ధికి దారేదీ?

✿అత్తెసరు ఆదాయం ✿సిబ్బంది వేతనాలకే చాలని వైనం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడ) అభివృద్ధి ప్రణాళికల్లోనే మిగిలిపోతోంది. లే అవుట్లు, బిల్డింగ్ ప్లా ద్వారా వచ్చిన ఆదాయం ఉద్యోగులు, సిబ్బంది జీతాలకే చాలని పరిస్థితి నెలకొంది. ముడ ప్రాంత అభివృద్ధి ముందకు కదలని పరిస్థితి నెలకొంది. 14 మండలాల పరిధిలోని పలు గ్రామాలు, బందరు నగరపాలక సంస్థ, పెడన పురపాలక సంస్థలను ముడ పరిధిలోకి తీసుకువచ్చారు. దీని పరిధిని మొత్తం 2,500 చదరపు కిలోమీటర్లుగా నిర్ణయించారు. (మిగతా 6లో)



ప్రతినెలా 1న జీతాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లింపులు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పిఎఫ్, ఏపీజిఎల్ఐ, పిఆర్సి, డిఏ ఎరియర్లు, సరెండర్ లీవులు తదితర ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం ఇచ్చిన కార్యచరణ మేరకు డిసెంబర్ 27వ తేదీ నుండి దశల వారీ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. సోమవారం యుటిఎఫ్ జగ్గయ్యపేట ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.క్రిష్ణయ్య, జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, యుటిఎఫ్ సభ్యులు అల్లిక నరసింహారావు, పులి శ్రీనివాసరావు, యం.రమణ, పి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన రాకేష్‌ని పరామర్శిస్తున్న ఎస్ఐ కృష్ణబాబు

గాయపడిన జర్నలిస్టుకు ప్రెస్‌క్లబ్ చేయూత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సూర్య దినపత్రిక రూరల్ విలేకరి యండ్రతి రాకేష్‌కు జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ సభ్యులు చేయూత అందించారు. సీనియర్ పాత్రికేయులు ఎం.సైదేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ప్రెస్‌క్లబ్ సభ్యులు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, సీనియర్ పాత్రికేయులు చింత శ్రీనివాసరావు 25 కేజీల బియ్యాన్ని అందించారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టి.ఎల్.ఎన్. ఆచార్యులు సభ్యులు చింత శ్రీనివాసరావు నజీర్ భాష కాకనబోయిన శివరామకష్ణ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

ఎస్ఐ పరామర్శ

జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన ప్రముఖ సూర్య జర్నలిస్ట్ యండ్రాతి రాకేష్ రాజుని సోమవారం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కృష్ణబాబు, సిబ్బంది రాకేష్ స్వగహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్ ఆంజనేయులు, అన్నేపాగ కిషోర్ బాబు, సతీష్, కూచిపూడి రవికుమార్, అన్నేపాగ పవన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - వత్సవాయి : పెరిక సంఘం మండల అధ్యక్షులుగా వడుగు సునీల్ కుమార్‌ను, ప్రధాన కార్యదర్శిగా సోమిశెట్టి సందీప్‌ను, కోశాధికారిగా దొంగరి పూర్ణచంద్రరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా స్థాయి సంఘ సమావేశంలో ఈ మేరకు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సునీల్ కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ అధ్యక్షులు కత్తిక రాఘవరావు, ప్రధాన కార్యదర్శి నరిశెట్టి చంద్రశేఖర్, కోశాధికారి రావి సూర్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి బిట్టు రమేష్, ఉమ్మడి కష్ణాజిల్లా పెరిక సంఘం కోశాధికారి పాయల రాజశేఖర్‌తో పాటు రాష్ట్ర నాయకులు తీర్థాల వెంకటేశ్వర్లు, శ్రీ బాదే వెంకటేశ్వరరావు, సంగాపు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

14వ రోజుకు అంగన్వాడీల సమ్మె

పలు రూపాల్లో నిరసన : శిబిరాల్లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీల సమ్మె క్రిస్మస్ పండుగ రోజు కూడా దిగ్విజయంగా కొనసాగింది. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులతో కలిసి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని వందలాది మంది అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెలో పాల్గొని, సోమవారం విజయవంతం చేశారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమ్మెకు పలు సంఘాలు మద్దతునిచ్చి మాట్లాడారు. ఆట-పాట జరిగింది. సిహెచ్.నరసింగరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, అధ్యక్షులు జి. బేబిరాణి మద్దతిచ్చి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. 14 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికిపైగా అంగన్‌వాడీ వర్కర్లు పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో సమ్మెకు మద్దతుగా నిస్తూ ఈ నెల 29న రాష్ట్రంలోని కార్మిక సంఘాలు మొత్తం ఐక్యంగా ఆందోళనకు సిద్ధం అవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు, పశ్చిమ సిటీ అధ్యక్షులు ఇవి నారాయణ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యల్లారాణి, కోశాధికారి జయనీరత్నకుమారి, టి.గజలక్ష్మీ, పెన్షనర్స్ సంఘం నాయకులు ఎంఎన్‌పాత్రుడు తదితరులు పాల్గొన్నారు. సంబంధిత లబ్దిదారుల తల్లులు, పిల్లలు మద్దతునిచ్చి మాట్లాడారు. **జగ్గయ్యపేట:** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలకు యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానన్న హామీని అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. క్రిస్మస్ పండగ సందర్భంగా అంగన్వాడీలు క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, యుటిఎఫ్ సభ్యులు అల్లిక నరసింహారావు, పులి శ్రీనివాసరావు, యం.రమణ, పి.పాపారావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సువర్చల, విశాలాక్షి, పాల్గొన్నారు. **మైలవరం :** అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమయంలో భాగంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం 14 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా ఒంటి కాలిపై నుంచొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం జి.కొండూరు ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, బాలకృష్ణ, పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అంగన్వాడీ కార్మికులు నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మన బోతుల శ్రీరాం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సీనియర్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె.సరళ, మహాలక్ష్మి,లక్ష్మి, విజయ, దుర్గ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న సమ్మె కొనసాగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మద్దతిచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్వీ భద్రం ఆకుల రవి బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో

జగ్గయ్యపేటలో

మైలవరంలో

నందిగామలో

తిరువూరులో

28న భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పరిరక్షించాలని కోరుతూ ఈనెల 28వ తేదీన రాష్ట్ర పిలుపులో భాగంగా అన్ని మండల కేంద్రాలలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బెంజిసర్కిల్ వద్ద గల కార్మికుల అడ్డా వద్ద సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు మాట్లాడుతూ నిర్మాణ కార్మికులకు గతంలో లాగా సంక్షేమ బోర్డు పథకాలను అమలు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డుకు సంబంధించిన నిధులను ఇతర పనులకు మళ్లించారని దీనితో కార్మికుల వెల్ఫేర్ నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆదరణ కమిటీ కార్యదర్శి వాసు, కోశాధికారి హరికృష్ణ, వెంకట రమణ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఒప్పో 5జి స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ పరికరాల బ్రాండ్ ఒప్పో ఎ59 స్మార్ట్‌ఫోన్ 5జిని విడుదల చేసినట్లు ఓప్పో రీజనల్ కో ఆర్డినేటర్ ఎం.ఎస్.రాజు తెలిపారు. ఎం.జి.రోడ్డులోని ఓప్పో షోరూమ్‌లో స్మార్ట్‌ఫోన్ పరిచయ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడెపుడా అని ఎదురుచూస్తున వారికి ఓప్పో 5జి స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. దీని ధర రూ.14,999లతో ప్రారంభమవుతుందని తెలిపారు. అన్ని ఓప్పో స్టోర్లలోనూ, ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లలోనూ లభ్యమవుతుందని తెలిపారు. ఈనెల 25వ తేదీ నుండి అందు బాటులో ఉంటుందని, తెలిపారు. రెండు వేరియంట్లలో లభ్యమవుతుందని, సిల్క్ గోల్డ్, స్టార్రీ బ్లాక్ కలర్‌లో అందుబాటులో ఉందని తెలిపారు.

ఉన్నత కోర్సులకు మెల్‌బోర్న్ సహకారం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి సంబంధించి యూనివర్శిటీ ఆఫ్ మెల్‌బోర్న్ సిఎస్ఆర్ స్పాన్సర్‌షిప్స్ అందచేయనుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సిటీ ఇన్‌ఛార్జి కె.ఎం.కె ప్రసాద్ తెలిపారు. నగరంలోని గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వివరాలను తెలియచేశారు. 9 నుండి 12వ తరగతి విద్యార్థుల కోసం ఈస్పాన్సర్‌షిప్ ఉందని అర్హత ఉన్నవారు పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈఅవకాశం ఉందని, గ్లోబల్ ఎడ్యుకేషన్ కార్యక్రమకంలో భాగంగా రోటరీ ఇంటర్నేషనల్ సంస్థలు, రోటరీ ఇండియా లిటరసీ మిషన్, సమగ్ర శిక్ష వంటి సంస్థల ద్వారా స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉందని తెలిపారు. వివరాలకు ఆయా సంస్థలను సంప్రదించవచ్చని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు ప్రజలందరూ సహకరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలైన కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల ఉద్యోగాల పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనంతో పాటు మున్సిపల్ రంగంలోని ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్, పబ్లిక్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు డ్రైవర్లకు వేతనాలు పెంచుతానని చెప్పారని కానీ ఐదేళ్లు పూర్తవుతున్న నేటికీ ఒక్కడు కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్‌రావు, నారాయణ, నరసింహారావు, కార్మికులతో కలిసి అయన సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు కార్మికులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

గన్నవరంలో...

కంకిపాడులో...

గుడివాడలో...

పండుగ రోజూ వీడని పట్టు

• కృష్ణాలో 14వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె • క్రిస్మస్ కేక్ కట్ చేసి నిరసనలు


అవనిగడ్డలో...

సమస్యలు పరిష్కరించాలని, సిఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. క్రిస్మస్ సందర్భంగా సమ్మె శిబిరంలోనే క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ వెలుగులు అందరి జీవితాల్లో నిండాలని, వైసిపి ప్రభుత్వానికి మంచి బుద్ధి ఇచ్చి సమస్యలు పరిష్కరించేలా చూడాలంటూ ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ ఉద్యమం కొనసాగిస్తామని చెప్పారు.

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలో అంగన్‌వాడీలు క్రిస్మస్ కేక్ చేశారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు. వేతనాలు పెంచమనడం నేరమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు రమాదేవి, సాంబ, సిఐటియు నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లి ఐసిడిఎస్ ఆఫీసు ముందు క్రిస్మస్ పండుగ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆయాలు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పౌల్ నాయుడు, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, శ్రామిక మహిళ కన్వీనర్ పి ధనశ్రీ, సిపిఎం నాయకులు లంకదాసుల అజయ్ గోష్, బొడ్డు నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు ఎమ్ పద్మ మద్దతు తెలిపారు. **కలెక్టరేట్ (కృష్ణా):** హామీలు అమలు చేయకుంటే ఈ నెల 31 తర్వాత సమ్మె తీవ్ర తరం చేస్తామని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి హెచ్చరించారు. కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో చేపట్టిన సమ్మెలో ప్రభుత్వ ఉదాసీన వైఖరి నిరసిస్తూ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు నాంచారమ్మ, రెజీనా రాణి, లక్ష్మి, అంజలి, విజయశ్రీ, సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత పాల్గొన్నారు. **కంకిపాడు:** అంగన్వాడి ప్రాజెక్టు ముందు జరిగిన కార్యక్రమంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు నళినికుమారి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడంకి నరేష్, సెక్టార్ లీడర్లు బీ కాళేశ్వరి, రమా, జి విజయలక్ష్మి, హలీమా బేగం, సుభాషిని లక్ష్మీ ప్రసన్న, కనకరత్న విజయలక్ష్మి పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడ ఐసిడిఎస్ కార్యాలయం ముందు కొనసాగుతున్న అంగన్వాడీల దీక్షలు సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును అంగన్వాడీలు కట్ చేశారు. అనంతరం జగనన్న అంగన్వాడీల కోర్కెలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, అంగన్వాడీలు గీత, త్రివేణి, వెంకటేశ్వరమ్మ, కష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** మొవ్వ సిడిపిఓ కార్యాలయం ఎదుట ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, సీఐటీయూ నాయకులు కరీముల్లా, బిసి సంఘం నాయకులు జి.వి.రమణ తదితరులు అంగన్వాడీ సమ్మెకు సంఘీభావం తెలిపారు. **అవనిగడ్డ:** అంగన్‌వాడీల సమ్మెకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొప్పన భాను, బొంతు ప్రకాష్, తోట ఆంజనేయులు, అంగన్‌వాడీలు నిర్మల, జ్యోతి, గాదె సుశీల, కె పాములమ్మ, కాశి, హంస, కె విజయ, రాణి పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రులో డిఎస్‌పి అనుమతితో తిరిగి సమ్మె కొనసాగించారు. సమ్మెకు ఎస్‌టియుడి నాయకులు డి.ధనరాజ్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, సోషల్ మీడియా ప్రతినిధి రాఘవేంద్ర, స్థానిక నాయకులు చాట్ల రమేష్, చింతపల్లి వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు కే ఉమారాణి, రత్న శ్రీ, పద్మజ, చిన్నారి, జ్యోతి, వాణి, సిఐటియు నాయకులు ఓ.గంగాధర్, ఐ.రాజు, ముళ్లపూడి విల్సన్, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో...

మొవ్వలో...

పామర్రులో...

'రాష్ట్రాభివృద్ధికి కలిసి పని చేస్తాం'

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

రాష్ట్రాభివద్ధి, యువత భవిష్యత్తు కోసమే టీడీపీ జనసేన కలిసి పనిచేయాలని ఇరుపార్టీల అధినేతలు నిర్ణయం తీసుకున్నారని మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, వడ్డి శివనాగేశ్వరరావు తెలిపారు.బాపులపాడు మండలం రేమల్లెలో యనమదల సుధాకరరావు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన టీడీపీ – జనసేన ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని క్రిస్మస్ సందర్భంగా కేక్కట్ చేశారు. క్యాండిల్లు వెలిగించి క్రీస్తు జన్మదినంద సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ దుష్టపరిపాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఇరుపార్టీల కార్యకర్తలు సమన్వయంతో, ఉమ్మడి కార్యాచరణతో పనిచేయాలని దిశానిర్ధేశం చేశారు. జెండాలు వేరైనా వైసీపీని ఓడించడం ఒక్కటే అజెండాగా కార్యకర్తలందరూ సమిష్టిగా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు యనమదల శ్రీనివాసరావు, కార్యదర్శి గుడివాడ విజయానంద్, వడ్లమూడి వెంకటకష్ణారావు, కలపాల రాధాకష్ణ, తుమ్మల వీరరాఘవేంద్రరావు, యువత నాయకులు కొల్లూరు చంద్రకాంత్, వడ్లమూడి జానకిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాకాని వెంకటరత్నంకు నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాని వెంకటరత్నం చేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు అన్నారు. కాకాని వెంకటరత్నం 51వ వర్ధంతిని పురస్కరించుకుని ఆకునూరులో ఆయన విగ్రహానికి పలువురు నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో పాడిపరిశ్రమ అభివృద్ధి, పాఠశాలల ఏర్పాటుకు ఆయన విశేషంగా కృషి చేసి నిస్వార్థ నాయకునిగా నిలిచారని గ్రామ మాజీ ఉపసర్పంచ్ వరప్రసాద్, తెలుగు రైతు నాయకుడు కాకాని శ్రీనివాసరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె కుటుంబరావు, చింతయ్య, తాతబ్బాయి పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** సామాన్య రైతు బిడ్డగా జీవితం ప్రారంభించి యావత్ జీవితాన్ని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం శ్రమించిన మహాజన నేత కాకాని వెంకటరత్నం అని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. హనుమాన్ జంక్షన్లోని కాకాని కళ్యాణ మండపం ఆవరణలో సోమవారం కాకాని వెంకటరత్నం 51వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చలసాని ఆంజనేయులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ ప్రాథమిక అవసరాలైన విద్య, వైద్య రంగాల అభివద్ధికి వారుచేసిన కషికి నిదర్శనమే కష్ణా జిల్లాలో జరిగిన సమగ్ర అభివృద్ధి అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సేనానిగా, నాయకునిగా పాల్గొని సాధించిన స్వాతంత్ర్య ఫలాలు సామాన్య ప్రజానీకానికి చేరాలనే తపనతో పరితపించి కషి చేసిన నిస్వార్థ సేవకుడు కాకాని అన్నారు.

ఉయ్యూరులో...

హనుమాన్‌జంక్షన్‌లో

క్రీడా పోటీలను పండుగలా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో ఈ నెల 26 తేదీ నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, గతంలో ఎన్నడూ జరగని విధంగా పెద్ద ఎత్తున 5 స్థాయిల్లో జరుగుతోందని, ఇందులో ఆసక్తిగల క్రీడాకారులను, ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి ప్రధాన క్రీడలు గ్రామ, వార్డు సచివాలయం, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో జరగనున్నాయన్నారు.తొలుత ఈనెల 26వ తేదీన మంగళవారం నుండి వచ్చే జనవరి 9వ తేదీ వరకు 508 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు సజావుగా నిర్వహించాలన్నారు. ఇప్పటికే మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి క్రీడల నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేశామని సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పోటీలు సజావుగా జరిగేలా చూడాలన్నారు.జిల్లాలో ఎంపిక చేసిన 298 ఆట స్థలాల్లో పోటీల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు.ఆట స్థలాల్లో వైద్య శిబిరాలు, మంచినీరు, అగ్నిమాపక యంత్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుధ్యం నిర్వహించాలన్నారు.ఏ క్రీడా బందం ఎవరితో ఎప్పుడు, ఎక్కడ ఏ మైదానంలో ఆడాలో మ్యాచ్ ఫిక్స్ ఫిక్సర్స్ ఇంకా మూడు చోట్ల పెండింగ్లో ఉందని వెంటనే పూర్తి చేయాలన్నారు.ఫ్లెక్సీ బ్యానర్లు, మస్కట్లు, తదితర ప్రచార సామాగ్రి విస్తతంగా వినియోగించి ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. ఆడుదాం ఆంధ్ర పాటలను గ్రామ గ్రామాన విస్తతంగా వినిపించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆట స్థలాలు, క్రీడాకారులకు ఏర్పాటు చేసిన వసతి గహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

దుర్గమ్మ దర్శనం కోసం క్యూలైన్లో యాత్రికులు

దుర్గమ్మ ఆలయానికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయానికి సోమవారం భక్తుల అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కాలే జీలు. పాఠశాలలు, కార్యాలయాలకు సెలవు రోజు (వరుస సెలవులు) కారణంగా సోమవారం ఉదయం నుండి అమ్మవారి దర్శనార్థం యాత్రికులు అధిక సంఖ్యలో విశేషంగా తరలివచ్చారు. భక్తుల రద్దీ దష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి కె.ఎస్.రామరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు.



భోజనం అందజేస్తున్న దృశ్యం

అనాథలకు భోజనం పంపిణీ

విజయవాడ : 31వ డివిజన్ ముత్యాల పాడు, అంబేద్కర్ కాలనీలో నివసి స్తున్న ఆటో వర్కర్ తిరువీధి సుబ్బారావు క్రిస్మస్ సందర్భంగా ముత్యాలంపాడు నుండి పంజా సెంటర్ వరకు మార్గమధ్యంలో ఫుట్ పాత్‌ల మీద, సెంటర్ డివైడర్‌ల మీద, బస్ స్టాప్‌లలో ఉండే అనాథలకు ఆటో మీద తీసుకువెళ్లి చికెన్ పలావ్ భోజనాలను దాదాపు 250 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెయింట్ మేస్త్రి టీ.కోటేశ్వరరావు, పెయింట్ వర్కర్స్ డివిజన్ సిఐటియు నాయకులు ఎస్.రాజేష్, టీ.కోటి తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్‌లోని శ్రీ భ్రమ రాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (పాత శివాలయం) నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహో త్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస రావు పాల్గొని పాత శివాలయం నూతన చైర్మన్ బొమ్ము మధుతో పాటు పాలకమండలి సభ్యులైన నాగోతి గురురామ్ ప్రసాద్, జూలూరు సౌజన్య శ్రీ లక్ష్మి, రాంపల్లి వాసు, తాటపూడి చంద్రశేఖర్, నాగోతి విజయ నిర్మల, కామినేని కోమల, వేలాది శాంతి, ఏనుగుల దుర్గా భవానీ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు, మండెపూడి ఛటర్జీ, మరుపిళ్ల రాజేష్, డైరెక్టర్లు నాగేశ్వరరావు, రమణ, మజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాత శివాలయం పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

చెస్‌లో నేషనల్ ఆర్బిటర్‌గా రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ చెస్ కోచింగ్ అకాడమి కోచ్, గుజ్జుల రామకృష్ణారెడ్డికి సీనియర్ నేషనల్ ఆర్బిటర్‌గా ఉత్తీర్ణత సాధించారని అకాడమి అధ్యక్షురాలు జె.సౌజన్య తెలిపారు. ఈసందర్భంగా రామకృష్ణారెడ్డికి సోమవారం అకాడమి కార్యాలయంలో అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా సౌజన్య మాట్లాడుతూ ఈనెల 16, 17 తేదీలలో విజయనగరంలో జరిగిన సీనియర్ నేషనల్ ఎగ్జామినేషన్‌లో ఎస్‌ఆర్‌ఆర్ కోచింగ్ అకాడమి నుండి రామకృష్ణారెడ్డి హాజరై ప్రతిభ కనపరచారని తెలిపారు. ఈసందర్భంగా శాతవాహన కళాశాల తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ చుక్కా యశోద, ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ శ్యామనపూడి వెంకటేశ్వరరావు పాల్గొని రామకృష్ణారెడ్డికి ఘన సత్కారం చేసి అభినందించారు. ఈసందర్భంగా ఆలిండియా చెస్ ఫెడరేషన్ వారు అందించిన సర్టిఫికెట్‌ను అందచేశారు.

సర్టిఫికెట్ అందుకుంటున్న రామకృష్ణారెడ్డి

స్విమ్మింగ్‌లో యుగంధర్‌కు పతకాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల వ్యాయామ అధ్యాపకులు డి.యుగంధర్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి.వీర బ్రహ్మాచారి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో పతకాలు సాధించడం అభినందనీయమని భవిష్యత్తులో కూడా మరిన్ని పతకాలు సాధించి ఎక్కువ మంది విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా కృషి చేయాలన్నారు. యుగంధర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాస్టర్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. తాను వివిధ విభాగాలలో నాలుగు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జివిపి కిషోర్, కృష్ణా యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ సౌజన్య పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

అసత్య ఆరోపణలొద్దు : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న ఎన్నికల్లో పోటీకి వెలంపల్లికి టిక్కెట్ లేదని తెలిసి ప్రతిపక్షపార్టీల నాయకులపై అసత్య ఆరోపణలను చేస్తున్నారని టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ ధ్వజమెత్తారు. సోమవారం పశ్చిమ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మవారి గుడిలో మాయమైన మూడు వెండి సింహాలు ఎక్కడున్నాయో చెప్పగలవా అంటూ ప్రశ్నించారు. దుర్గ గుడిలో జరుగుతున్నటువంటి అవినీతిలో అక్కడున్న చీరలు, కొబ్బరి చిప్పలు దందా ఎవరు చేస్తున్నారన్నారు. కరోనా టైంలో వ్యాపారస్తుల నుండి చందాలు వసూలు చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లె రాధాకష్ణ, ఎన్టీఆర్ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, డివిజన్ పార్టీ అధ్యక్షులు కొప్పుల గంగాధర్ రెడ్డి, సుభాని, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుకాసి సరిత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు ఎంఎస్ బేగ్

లెనిన్ క్లబ్ ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆదిత్య బిర్లా గ్రూపుకు చెందిన లెనిన్ క్లబ్ అండ్ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తుందని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని లెనిన్ క్లబ్ షోరూమ్ ఇన్‌ఛార్జి ఎం.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.జి.రోడ్డులోని లెనిన్ షోరూమ్‌తో పాటు అన్ని చోట్ల ఆఫర్లు వర్తిస్తాయన్నారు. ముఖ్యంగా ఎంతో మందిని ఆకట్టుకుంటున్న లినెన్ బ్రాండ్ల పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని ప్రతి ఒక్కరికీ లెనిన్ వస్త్రాలను అందించాలనే ఉద్దేశంతో సరికొత్తగా ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. టెక్స్‌టైల్ ఫ్యాషన్ బ్రాండ్‌లో లినెన్ అగ్రస్థానంలో ఉందని 'లెట్ గో ఆఫ్' అనే పేరుతో వినూత్న ప్రచారం నిర్వహించి లెనిన్ వస్త్రాలను అందరికీ అందించనున్నట్లు తెలిపారు.

కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలో అనుములంక గ్రామానికి చెందిన కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం చేసినట్లు తెలుగు నాడు విద్యార్థి విభాగ రాష్ట్ర (టిఎన్ఎస్ఎఫ్) అధ్యక్షులు చావా సతీష్ తెలిపారు. గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, మందులకు సైతం ఇబ్బంది పడుతున్న నలుగురిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున సోమవారం అందజేశారు. గ్రామానికి చెందిన గొల్లమందల పెద్దకష్ణ, వేల్పుల సంజీవరావు, భక్తుల ముత్తయ్య, కోపూరి సుబ్బయ్యలకు సాయం అందించారు. బాధితులు సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి నరసింహారావు, అంజిరెడ్డి ఉన్నారు.

సాయం చేస్తున్న దృశ్యం

టోర్నమెంట్‌లో పాల్గొన్న పిల్లలు, పెద్దలు

60 డివిజన్లో జూనియర్స్ షటిల్ టోర్నమెంట్

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాంబే కాలనీలో సోమవారం షెటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులందజేశారు. ఈ బ్లాక్ షెటిల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ టోర్నీలో మొదటి బహుమతి పి.ఉదయ్ ఎం.జస్వంత్, రెండో బహుమతి జి.చరణ్‌జిసాంబ, మూడో బహుమతి ఎం.చాణిక్య, ఎస్.కార్తీక్ అందుకున్నారు. వీరికి బహుమతులు స్థానిక పాస్టర్ చేతుల మీదుగా స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

మరమ్మతులకు విరాళం

డ్రెయినేజీ పైపులు అమర్చుతున్న దృశ్యం

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలో తాతకుంట్ల గ్రామంలో ఆర్‌సిఎం చర్చ్ ప్రవేశ ద్వారంలో డ్రైనేజీ సమస్య ఉందని దానికి సిమెంటు పైపులు పాడయ్యాయని సంఘ స్తులు చర్చిలోకి ప్రవేశించడానికి ఇబ్బంది పడుతున్నారని చర్చి సంఘస్తులు, కమిటీ వారు గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ వెంక టేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ నూతన సిమెం ట్ పైపులను అమర్చేందుకు రూ.పదివేలు విరాళంగా అందజేశారు. ఎన్‌టి. వెంకటే శ్వరరావుకు, సహకరిం చిన కోలేటి రంగా రావుకు సంఘ పెద్దలు గెద్దల రవి, సుమలత, శ్రీకాంత్, కళ్యాణ్, రాము, రాజ్ కుమార్ రాజేష్, సంఘస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కలశ ఊరేగింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రికి భవానీ భక్తులు కలశ జ్యోతులతో ఊరేగింపుగా రానున్నట్లు దుర్గగుడి ఆలయ అధికారులు సోమవారం తెలిపారు. 26వ తేదీ మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం 6 గంటలకు సత్యనారాయణ పురం శ్రీ శివరామ కష్ణ క్షేత్రం (రామకోటి) నుండి కళశజ్యోతులతో భవానీ భక్తులు ఉత్సవ ఊరేగింపుగా ప్రారంభమై దుర్గమ్మ దేవాలయానికి చేరుకుంటారని ఆలయ ఇఒ రామారావు, చైర్మన్ కర్నాటి తెలిపారు.

'విమర్శలు అర్థరహితం'

ప్రజాశక్తి - నందిగామ : గొర్రెల మేకల సంఘం అభివృద్ధికి మాజీ మంత్రి కెపి సారథి ఏమీ చేయలేదని మాజీ చైర్మన్ గొర్రెపర్తి రామకృష్ణ ఆరోపణలు చేయటం అర్థరహితమని కృష్ణా జిల్లా గొర్రెల మేకల సంఘం మాజీ అధ్యక్షులు దుద్దుకూరు వెంకటకష్ణ ఖండిం చారు. సోమ వారం దుద్దుకూరు వెంకటకృష్ణ నందిగామలో విలేకరులతో మాట్లాడుతూ 1993లో మాజీ సిఎం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో పనిచేసినప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి రఘువీరారెడ్డి గొర్రెల మేకల సంఘం ఏర్పాటు చేశారని తెలిపారు. 2004లో సంఘం ఫెడరేషన్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి ఆధ్వర్యంలో ఎన్‌సిటిసిని ఒప్పించి రూ.100 కోట్లు నిధులు తీసుకొచ్చారన్నారు.

గోనె సంచుల కోసం రైతుల అవస్థలు

రోడ్డుపై ఆంబోసిన ధాన్యం

రెండు వారాలుగా రోడ్లపైనే ధాన్యం

ప్రజాశక్తి-గన్నవరం

గోనె సంచులు లేక ధాన్యం అమ్ముకోలేక మండలంలోని రైతులు నానా అవస్థలు పడుతున్నారు. నవంబరు చివర్లో యంత్రాలతో కోతలు కోసి ధాన్యం రోడ్లపై ఆరబెట్టి, తుపాన్‌కు తడిసి ముద్దయి, మళ్లీ వాటిని ఆరబెట్టి ధాన్యం విక్రయానికి సిద్ధం చేసిన రైతులకు మొండిచెయ్యే ఎదురవుతుంది. పదిహేను రోజులుగా ధాన్యం రోడ్లపైనే ఉందని, అమ్ముదామని గోనె సంచుల కోసం ధాన్యం నమూనా (శాంపిల్) తీసుకుని రైతు భరోసా కేంద్రాలకు వెళ్తే గోనె సంచులు లేక అధికారులు మొహం చాటేస్తున్నారని వాపోతున్నారు. తుపాన్‌కు ముందే పచ్చి వడ్లు అయినా తేమ శాతంతో నిమిత్తం లేకుండా రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని, తేమ శాతం ఎక్కువగా ఉంటే ధర తగ్గించి కొనాలని, ముందుగా రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించాలని ప్రభుత్వం, అధికారులు చేసిన ప్రకటనల వల్ల రైతాంగానికి ఏమాత్రం మేలు జరగలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. తుపాన్‌కు ముందు ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసిన మిల్లర్లు ఆఫ్లైన్ ద్వారా ఒక్క గింజ కూడా రైతుల వద్ద నుంచి సేకరించకపోవడంతో రైతులు నిండా మునిగారు. సన్న, చిన్నకారు, కౌలు రైతులు తడిసిన ధాన్యం మళ్లీ రెండో సారి ఆరబెట్టి విక్రయానికి సిద్ధం చేసి గోనె సంచులు కోసం రైతు భరోసా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన చెందుతున్నారు. గోనె సంచులు కోసం వెళ్తే నేడో, రేపో వస్తాయంటూ అధికారులు నుంచి సమాధానం వస్తుందని అంటున్నారు. అధికారుల ప్రకటనలకు, చేతలకు పొంత లేకుండా పోతుందని, దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రోజులు తరబడి గోనె సంచుల కోసం రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు అవసరమైన గోనె సంచులను అందుబాటులోకి తీసుకువచ్చి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని వారు కోరుకుంటున్నారు.

గోనె సంచుల కోసం పడిగాపులు

కాకాని, కౌలు రైతు

వరి యంత్రాలతో కోత కోసి ధాన్యం రోడ్లపై ఆరబెట్టాను. తుపాన్‌కు ముందే విక్రయిద్దామన్నా, తరువాత ధాన్యం విక్రయిద్దామన్నా రైతు భరోసా కేంద్రంలో గోనె సంచులు ఇవ్వక నానా అవస్థలు పడుతున్నాను. ఇప్పటికే ఎంతో నష్టం చవిచూసిన మాకు ఈ సారి తుఫాను కూడా ధాన్యం మిల్లుకు వెళ్లక పోతే పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోవడం ఖాయం.

గోనె సంచులు ఇవ్వాలి

ఉపేంద్ర, కౌలు రైతు

నవంబరు చివరిలో రెండు ఎకరాలలో యంత్రాలతో కోత కోసి ధాన్యం ఆరబెట్టాం. తుఫాన్ వల్ల నిండా మునిగి రెండో సారి ధాన్యం అరబెట్టుకోవడానికి నానా తంటాలు పడాల్సి వచ్చింది. తీరా ధాన్యం ఆరుదలకు వచ్చే సరిగి గోనె సంచుల కొరతతో ధాన్యం ఎప్పటికి అమ్ముడు పోతుందోనని ఆందోళనగా ఉంది.

కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: క్రిస్మస్ సందర్భంగా మచిలీపట్నంలోని మలకాపట్నం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు మేడికొండూరు మధుకర్, మేరీస్టెల్లా ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. స్థానిక మల్కాపట్నం దైవజనులు పెదపూడి ఇమ్మానుయేల్ ఆనంద్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కొడాలి అజయ్, బొకినాల విజయ్‌కుమార్, గంద్రపు సీనయ్య, గుమ్మడి విద్యాసాగర్, చుక్క జయంత్, చుక్క రవి తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: స్థానిక యుటిఎఫ్ భవన్‌లో సోమవారం పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం (పిఈడబ్ల్యుఎ) కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 డైరీ, కేలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగం సంయుక్త కార్యదర్శి విట్టంశెట్టి వెంకయ్య, టిడిపి నాయకులు కె సత్యనారాయణ, పిఈడబ్ల్యుఎ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నీలం రాంప్రసాద్, ఎస్.సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామ్మోహన్‌కు సన్మానం

ప్రజాశక్తి-గన్నవరం: వైసిపి రాష్ట్ర బిసి కార్యదర్శి జలసూత్రం రామ్మోహనరావును సోమవారం రియల్ మీడియేటర్స్ ఘనంగా సన్మానించారు. సర్పంచ్ నిడమర్తి సౌజన్య, నాగేశ్వరావు దంపతులు చేతుల మీదుగా సన్మానం చేశారు. వైసీపీలోనే బీసీలకు సముచిత స్థానం ఉందని సౌజన్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం రియల్ మీడియేటర్ సంఘం నాయకులు గండికోట సీతారామయ్య, నక్కిన శ్రీనివాస్, నెరుసు శివశంకర్, బాషా పాల్గొన్నారు.

న్యాయవాదుల దీక్షకు మద్దతు

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యాక్ట్ 27 జీవో నెంబర్ 512ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సర్పంచుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కాకరాల సుభాష్ చంద్రబోస్ (సురేష్) మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరరావు, మండవ రవీంద్రనాథ్ ఠాగూర్, పొట్లూరి రామ్మోహన్రావు, న్యాయవాదులు పువ్వుల ప్రవీణ్, నందమాల బాలసుబ్రమణ్యం, గోపిరెడ్డి, భాజీ ఖాన్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం గన్నవరం ఎస్సీ కాలనీలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గన్నవరం పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్‌రావు, నాయకులు సులోచన, జాస్తి మురళి పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-కోడూరు: జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు సోమవారం వైసిపిలో చేరారు. వీరికి కోడూరు ప్రధాన సెంటర్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పరిసే మాధవరావు, కొండవీటి వీర వెంకట నారాయణరావు, బడే హేమ గంగాధర్, కోట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్టేట్ బ్యాంక్ రోడ్డులో సోమవారం ఒక లారీ రివర్స్ చేసే క్రమంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. డ్రైవర్ తల బయటపెట్టడంతో తల స్తంభానికి తగిలి తీవ్ర రక్తస్రావం జరిగింది. ప్రమాదం జరిగిన గంట తరువాత కూడా అంబులెన్స్ రాలేదు. కోడూరు ఎస్సై రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో సిబ్బంది లారీ డ్రైవర్‌ను అంబులెన్స్‌లో అవనిగడ్డ ఏరియా ఆసుపత్రికి తరలించారు. లారీ ప్రమాదం సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడంతో రెండు గంటలు కోడూరులో విద్యుత్‌కు అంతరాయం కలిగింది.

ఆరో రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని సిఐటియు కృష్ణాజిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు ప్రస్తుత సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో చేపట్టిన సమ్మె సోమవారానికి ఆరో రోజుకు చేరుకుంది. సమ్మెకు సంఘీభావం తెలిపిన సుబ్రమణ్యం మాట్లాడుతూ గత ఎన్నికల ముందు జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు తాను అధికారంలోకి వస్తే సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అమలు చేయలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ, మినిమం టైం స్కేల్, హెచ్ఆర్ఎ, డిఎ అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు. పార్ట్ టైమ్ విధానాన్ని రద్దు చేసి ఫుల్ టైమ్ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు, ఎస్.శివ నాగరాజు, కోశాధికారి ఎం.ప్రశాంతి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

దోకిపర్రులో వేడుకగా ధ్వజారోహణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని దోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ధ్వజారోహణ కార్యక్రమం వేడుకగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పివి కృష్ణారెడ్డి, సుధారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యాత్రికులతో పాటు నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ దంపతులు, ప్రసన్న పాల్గొన్నారు. ధ్వజారోహణ అనంతరం యాత్రికులకు గరుడ ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిఉత్సవ విగ్రహాన్ని సూర్యప్రభ వాహనంలో ఆలయ మండపానికి తీసుకువచ్చారు. యాత్రికుల దర్శన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దోకిపర్రు గ్రామంలో శేష, హంస వాహనాల్లో విహరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గజ వాహనోత్సవం, విశేష తిరుమంజనం, రథోత్సవం, ఊంజల సేవ, గరుడోత్సవం, ఆస్థానం, ఏకాంత సేవలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

నేటి నుంచి ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ఈ నెల 26వ తేదీ మంగళవారం నుండి గుడ్లవల్లేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఘనంగా ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

రూ.లక్ష అపహరణ

ప్రజాశక్తి-చల్లపల్లి: వక్కలగడ్డలో సోమవారం దొంగతనం జరిగింది. గ్రామంలోని వైద్య ఆరోగ్య శాఖ ఉప కేంద్రం వెనుక ఇంటిలో నివసిస్తున్న మద్దాల సాగర్ టీస్టాల్ వద్ద ఉన్న సమయంలో అతని భార్య ఇంటికి తాళం వేసి చల్లపల్లికి సరుకులు కొనేందుకు వెళ్లింది. ఈ సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళాలు పగులకొట్టి రూ.లక్ష అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు చల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీ జరిగిన ఇంటిని ఏఎస్ఐ వెంకటేశ్వరరావు పరిశీలించారు.

క్రిస్మస్ సందర్భంగా ఆళ్ల విజయలక్ష్మి జ్ఞాపకార్థం చీరెలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ : తూర్పు నియోజకవర్గం15వ డివిజన్ రామలింగేశ్వర నగరలో క్రిస్మస్ సందర్భంగా పలు చర్చిలలో ఆళ్ళ విజయలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త ఆళ్ల రామరావు, ఆమె కుమారుడు ఆళ్ల శ్రీను, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు చేతుల మీదుగా పేదలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతికి ప్రతీక ఏసుక్రీస్తు జననం అని, క్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ ఆచారించాలని కోరారు. అందరూ అయన మార్గంలో నడవాలని, సాటి మనిషి పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని ఆమె ఆకాంక్షించారు. పేదలకు సాయం చేయడం నిజమైన క్రిస్మస్ అన్నారు. పేద మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న ఆళ్ళ రామారావు కుటుంబానికి డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు చర్చిల పాధర్‌లు పాల్గొన్నారు.

ఘంటసాల ఆలయాన్ని దర్శించుకున్న ఆదూరి

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల గ్రామంలో శ్రీ బాలపార్వతి సమేత శ్రీ జలధీశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ సంయుక్త కమిషనర్ ఆదూరి వెంకటేశ్వర రావు కుటుంబసమేతముగా సోమవారం దర్శించుకున్నారు. ఈ దేవాలయ విశిష్టత కొంత మంది చెప్పగా, దర్శనానికి వచ్చానని తెలియచేశారు. దేవాలయ దర్శనముతో చాలా సంతప్తి కలిగిందని చెప్పారు. కృష్ణాజిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ మరియు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు గొర్రెపాటి రామకృష్ణ వారిని ఆలయ మర్యాదలతో దేవాలయ చిత్రపటం అందించి శాలు వాతో సత్కరించారు.

ఎంపి కృష్ణదేవరాయలుకు వినతిపత్రం అందిస్తున్న కెవి టీచర్స్ యూనియన్ నేతలు కెవిడి.ప్రసాద్, ఎన్.చలపతి, జి.శివనాగేశ్వరరావు, బి.ఎస్.వి.సీతారామ్, ఎమ్‌డి.నసీమ్

సమస్యలను పరిష్కరించండి

ఎంపి కృష్ణదేవరాయలుకు కేంద్రీయ విద్యాలయం టీచర్స్ యూనియన్ నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్రీయ విద్యాలయంలో పనిచేసి రిటైరైన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయుల సమస్యలను సంబంధిత మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయలుకు ఆల్ ఇండియా కేంద్రీయ విద్యాలయ రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కెవిడి.ప్రసాద్, రిటైర్డు ప్రిన్సిపాల్ ఎన్.చలపతి, జి.శివనాగేశ్వరరావు, కెవిపిఎస్ఎస్ హైదరాబాద్ రీజియన్ అధ్యక్షులు బి.ఎస్.వి.సీతారామ్, ఎమ్‌డి.నసీమ్ తదితరులు ఎంపిని కలిసిన వారిలో ఉన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎంఎసిపి సమస్య, సిజిహెచ్ఎస్.సౌకర్యాలు వెంటనే కల్పించి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రారంభానికి నోచని పాఠశాలలను వెంటనే అందుబాటులోకి తేవాలని, అమరావతి రీజియన్ ప్రాంతీయ కేంద్రీయ విద్యాలయం సంఘటన్ ఏర్పాటు చేయాలని, కేంద్రీయ విద్యాలయంలో ఆపివేసిన గ్రాండ్ చిల్డ్రన్ అడ్మిషన్ కోటాను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంపి కృష్ణ దేవరాయలు స్పందిస్తూ...ఈ సమస్యలను సంబంధిత మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్: కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, పార్టీకి కార్యకర్తలే బలమని యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్ అన్నారు. బొమ్ములూరులోని పలువురు కార్యకర్తలను సోమవారం పరామర్శించి క్రిస్మస్ సందర్భంగా ఆర్సీఎం చర్చిలో నిర్వహించిన ప్రత్యేకప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు.బొమ్ములూరులో ఇటీవల మరణించిన దర్శిన ఏసుపాదం కుటుంబసభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థికసాయమందించారు. రోడ్డు ప్రమాదంలో గ్రాయాలపాలైన పిల్లి రాముకు పరామర్శించి 10వేల రూపాయలు వైద్యఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వేగే కష్ణారావు, కార్యదర్శి గుళ్లపూడి వెంకటేశ్వరావు, జాన్సన్, గండేపూడి నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి మృతి టిడిపికి తీరని లోటు : యార్లగడ్డ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : టీడీపీ ఆవిర్భావం నుండి నిబద్ధతతో పార్టీకి సేవలం దిస్తూ, గ్రామాభివృద్ధికి తన వంతు సహకారమందించిన యలమంచిలి చలపతిరావు మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.

బాపులపాడు మండలం కాకులపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేత యలమంచిలి చలపతిరావు (86) వద్ధాప్యకారణాలతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని యార్లగడ్డ వెంకట్రావు సందర్శించి మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావుతో కలిసి పార్థివదేహంపై టీడీపీజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. టీడీపీ కాకులపాడు గ్రామ అధ్యక్షుడిగా రెండు సార్లు పనిచేసిన యలమంచిలి చలపతిరావు నిబద్ధతతో గ్రామాన్ని టీడీపీకి కంచుకోటగా మలచారన్నారు. పార్టీ అధ్యక్షుడిగా గ్రామాభివద్ధికి తన వంతు సహకారమందించిన మహెూన్నతుడు యలమంచిలి చలపతిరావు అని పలువురు కొనియాడారు. కష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని అంజనేయులు, జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్బాబు, కష్ణామిల్క్యూనియన్ జిల్లా డైరెక్టర్ పాలడుగు నాని, సాగునీటి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకష్ణ, సర్పంచ్ కాజ ప్రసాద్, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, సూరపనేని రంగారావు, వాసు, రవీంద్ర కుమార్, శ్రీరామచంద్రమూర్తి, నందిగం స్వామి, తాణంకి స్వామిదాసు, చెన్నుబోయిన బీరయ్య, తదితరులు చలపతిరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం బూతుమిల్లిపాడు గ్రామ ఆర్‌సిఎం చర్చిలో 40 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నూజివీడు ఎండిఓ వి.ఏ.విజయ కుమార్, విన్సెంట్ డే పాల్ సొసైటీ విజయవాడ సెంట్రల్ కౌన్సిల్ అధ్యక్షులు డి.కుమార్, ఉపదేశీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ముడ అభివృద్ధికి దారేదీ?

మచిలీపట్నం, పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను, కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక, మోపిదేవి, గుడ్లవల్లేరు మండలాలతోపాటు జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏలూరు జిల్లాలో విలీనమైన కైకలూరు, ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి మండలాలు ముడ పరిధిలో ఉన్నాయి. ముడ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం, దాన్ని ఆచరణలో పెట్టడం వంటివి ముడ బాధ్యతగా తీసుకోవాలి. ఈ ప్రణాళికల అమలుకు స్వంత ఆదాయ వనరులను సమకూర్చుకోవాలి. ముడ పరిధిలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ, భవన నిర్మాణ అనుమతుల ద్వారా మాత్రమే ఆదాయం వస్తుంది. పంచాయతీల్లో 300 మీటర్లకు పైబడి విస్తీర్ణంలో నిర్మించే భవన నిర్మాణాలకు, పట్టణాల్లో 1000 మీటర్ల పైబడి ఉన్నవాటికి ముడ అనుమతులు ఇవ్వాలి. ప్రస్తుతం ముడాకు ప్రతినెలా రూ.15 లక్షలు ఆదాయం వస్తుంటే, ఆ మొత్తం కార్యాలయం అద్దె, చైర్పర్సన్, ఉద్యోగుల జీతాలు తదితరాల నిర్వహణకే సరిపోతోంది.

అద్దె భవనంలోనే కార్యాలయం

విజయవాడ సమీపంలోనూ, జాతీయ రహదారి 65, 16 మధ్య విజయవాడ- మచిలీపట్నం, గన్నవరం -హనుమాన్ జంక్షన్, 216 ఏ ప్రధాన జాతీయ రహదారిలో సమీపంలోని గుడివాడ-హనుమాన్ జంక్షన్, మరో జాతీయ రహదారి పామర్రు-కైకలూరు సమీపంలోని గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపాల్టీలు, మేజర్ పంచాయతీలు ఎక్కువగా రియల్ ఎస్టేట్, అపార్టుమెంట్ల క్రయవిక్రయాల వ్యాపారం ఎక్కువుగా జరుగుతోంది. ఈ మొత్తం ఎపి సిఆర్‌డిఎ పరిధిలో ఉంది. ముడ పరిధిలో కేవలం మచిలీపట్నం నగరపాలక సంస్థ, పెడన మున్సిపాల్టీలు మాత్రమే పట్టణాలుగా ఉన్నాయి. మిగిలిన అత్యధిక విస్తీర్ణంలో గ్రామీణ ప్రాంతాలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముడ పరిధిలో రియల్ ఎస్టేట్, అపార్టుమెంట్లలో ప్లాట్ల క్రయ విక్రయ వ్యాపారాలు నామమాత్రంగానే సాగుతున్నాయి. దీంతో చాలీచాలని ఆదాయ వనరులతోనే నెట్టుకు రావాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే ముడను పదేళ్ల క్రితం ఏర్పాటు చేసినా సొంత కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేసుకోలేని దుస్థితిలో ఉంది.

మాటల్లోనే మాస్టర్ ప్లాన్

ముడ పరిధిలో 2051 సమగ్రాభివృద్ధి నిమిత్తం మాస్టర్‌ప్లాన్ రూపకల్పనకు చర్యలు తీసుకున్నారు. అదీ ముందుకు సాగడం లేదు. మాటలకే పరిమితమైంది. పాలకులు స్పందించి నిర్దేశించుకున్న ప్రణాళికను అమలు చేయడంతోపాటు ఆదాయం పెంపునకు అవసరమైన మార్గాలను అన్వేషించి ముడను పరిపుష్టం చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

విసిగివేసారిన మున్సిపల్ కార్మికులు

సన్నద్ధమయ్యారు. ఇప్పటికే సమ్మె నోటీ ఇచ్చిన విషయం తెలిసిందే. మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపో వర్కర్స్ యూనియన్, మునిసిపల్ కార్పొరేషన్ వాటర్ అండ్ డ్రైనేజి వర్కర్స్ యూనియన్, పార్క సెక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఐదు వేల మంది కార్మికులు కూడా భాగస్వాములవుతున్నారు. ఉదయం 5.30 గంటల నుంచే ఎక్కడికక్కడ పారిశుధ్య పనిని నిలిపివేయనున్నట్లు కార్మికులు ప్రకటించారు. విఎంసి పరిధిలో పబ్లిక్ హెల్త్ వర్కర్లు 3,400 మంది, మాఫింగ్ వర్కర్లు 300 మంది, వాటర్- డ్రైనేజి వర్కర్లు 1000 మంది, పార్కు సిబ్బంది 270 మంది, వెహికల్ డిపో కార్మికులు 725 మంది, నైట్ శానిటేషన్ కార్మికులు 200 మందితోపాటు మరో 350 మంది పర్మినెంట్ వర్కర్లు పని చేస్తున్నారు. పర్మినెంట్ వర్కర్లు మినహా మిగిలిన సుమారు ఐదు వేల మంది కార్మికులు సమ్మెలోకి వెళుతున్నారు. ప్రస్తుతం నగర జనాభా కనుగుణంగా మరో 2,500 మంది కార్మికులను భర్తీ చేయాల్సి ఉన్నా...ఉన్న కార్మికులపైనే అధికారులు పని భారం మోపుతున్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్త చెదారం, వ్యర్థాలు, పెరిగిన పని భారం కారణంగా ప్రతి డివిజన్‌కు 60 నుంచి 70 మంది వరకు కార్మికులు పని చేయాల్సి ఉంది. కానీ సగటున కేవలం 30 మందిలోపే పని చేస్తున్నారు. రోజుకు 500 టన్నులకుపైగా చెత్త ఉత్పత్తి అవుతోందని విఎంసి అధికారుల అంచనా. అరకొరగా ఉన్న కార్మికులతో రాత్రింబవళ్లు పని చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పండగకు ఆఫ్ డే సెలవు మంజూరు చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ స్లిప్‌ల్లో ఉన్న తప్పొప్పులను సరి చేయాలని, దెబ్బతిన్న బాస్కెట్లకు మరమ్మతులు చేయాలని, యాక్సిడెంట్ మరణాలు, సహజ మరణాలకు రూ.25 లక్షల బీమా సదుపాయం కల్పించాలని, ప్రీమియం డబ్బులు విఎంసి భరించాలని కార్మికులు కోరుతున్నారు. అలాగే ఏళ్ల తరబడి పెండింగ్‌లో వందలాది మంది ఉద్యోగ, కార్మికులకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సరెండర్‌లీవ్‌లు, ఇంక్రిమెంట్లు, డిఎలు మంజూరు చేయాలని, యూనిఫామ్, సబ్బులు, చెప్పులు ఇవ్వాలని, ఉదయం మస్టర్ సమయంలో పావు గంట గ్రేస్ పిరియడ్ సమయం ఇవ్వాలని, అధికారులు లీడ్ వర్కర్ల వేధింపులు ఆపాలని కార్మికులు కోరుతున్నారు.

ఇచ్చిన హామీలను విస్మరించిన సిఎం జగన్

300 శాతం వరకు పెరిగాయని, కానీ కార్మికుల వేతనాలు మాత్రం కేవలం 25 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పబ్లిక్‌హెల్త్, వెహికల్ డిపో తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని కోరారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తానని జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చే నాలుగున్నర ఏళ్లకు పైగా అవుతున్నా ఏ ఒక్క సమస్యా పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. అనేక ఆందోళనల అనంతరం కూడా మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం కేవలం రూ.21 వేలు మాత్రమే ఇస్తోందన్నారు. వాటర్ సప్లయి, డ్రైనేజి, పార్కులు తదితర విభాగాల్లోని 2 వేల మంది కార్మికులకు హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. విధుల్లో కార్మికులు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నా, క్షతగాత్రుల వుతున్నా బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడంలేదని విమర్శించారు. యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండివైఖరిని విడనాడి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిత్ర ద్రోహం చేసి సమ్మెను విరమించాలనుకున్న కార్మిక సంఘాలకు కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో యూనియన్ నేతలు టి.తిరుపతమ్మ, జయరావు, బ్రహ్మయ్య, ధనకొండ వెంకటేశ్వరరావు, మహేష్, నరేంద్ర, చిన్న, కృష్ణ, నాగరాజు, శ్రీనివాస్, కొండ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మద్దతు

కార్మికులు చేసే న్యాయమైన సమ్మెకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని విజయవాడ, మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్లు, కొండపల్లి, నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, గుడివాడ, పెడన, ఉయ్యూరు, తాడిగడప మునిసిపాలిటీల్లోని ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చిన యూనియన్ నేతలు, కార్మికులు మస్టర్‌పాయింట్లు, క్లస్టర్ల వద్ద, నివాస ప్రాంతాల్లో కరపత్రాలు, గ్రూపు మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌లు తదితర రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారని తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

నేను రక్కాసి ధనుంజయ, S/o వెంకటరెడ్డి, ఫ్లాట్ నెంబర్ 203, ఆహ్లాద రెసిడెన్సీ, వెంటర్నరీ కాలనీ 4వ రోడ్డు, విజయవాడ-520008 అడ్రసులో నివాసం ఉంటున్నాను. ఈనెల 19-12-2023న నా పోస్‌పోర్టు రెన్యువల్ నిమిత్తం సంబంధిత పత్రాలు జిరాక్స్ తీసుకోవడానికి నా నివాసం నుంచి ఆంధ్ర లయోల కళాశాల వైపుకు వెళ్లినప్పుడు పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. కావున తమరికెవరికైనా లభించిన యడల పై అడ్రసుకుగానీ, క్రింది ఫోన్ నెంబర్‌కు గాని తెలియపరచగలరు. **9618210707**

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, గుడివాడ

ఐ.ఎ.నెం.706/2023 మరియు ఐ.ఎ.నెం.707/2023

ఇన్

హెచ్.యమ్.ఒ.పి.నెం.60/2022

బిట్వీన్:
Neela Surekha ...Petitioner/Respondent
And
Neela Uma Maheswara Rao
...Respondent/Petitioner

To,
Neela Uma Maheswara Rao, S/o Chandra Sekharacharyulu, Hindu, Aged about 38 years, Employee(LIC), R/o Dondapadu Village, Gudivada Rural Mandal, Krishna District.

పై నెంబర్ గల పిటీషన్లలో రెస్పాండెంట్/పిటిషనర్‌కి ఐ.ఏ లలో i.e 706/2023 మరియు 707/2023 నోటీసులు నిమిత్తం ది.09-01-2024వ తేదిన వాయిదా ఉన్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10-30 గం॥లకు రెస్పాండెంట్/పిటిషనర్ స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు పై కోర్టువారి ఎదుట తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:09-01-2024
గుడివాడ,
ది.24-12-2023

ఇట్లు
కట్టా బాలకృష్ణ,
అడ్వకేట్, గుడివాడ,
సెల్ నెం.7093420723.

అవనిగడ్డలో...

గుడివాడలో...

ఉయ్యూరులో...

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రజాశక్తి-గుడివాడ: క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి నుండే ఆర్సియం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్ లోని మౌంట్ కార్మెల్ ఆర్సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్లోని అవిలాపురి చిన్న తేరే జమ్మ ఆర్సీఎం-2 దేవాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాదిమంది ప్రజానీకం పాల్గొన్నారు. ఫాదర్లు గుజ్జుల మైకేల్, జాన్ హరీష్లు, గుడ్ మెన్ పేట చర్చిలో విచార గురువు ఎం లూయిస్, రాజు చింతా రాకేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, సభ్యులు బెజ్జం సువర్ణ రాజు, మెండా కిరణ్, అంతోని, క్రీస్తు రాజు, భాస్కర్, వి జీవరత్నం పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వెనిగండ్ల రాము ఏలూరు రోడ్ లోని ఆర్సిఎం చర్చిలో అర్ధరాత్రి జరిగిన ప్రార్థన కార్యక్రమంలో తన తల్లి శాంతకుమారి, సోదరుడు రామకృష్ణ కుటుంబ సభ్యులతో పాల్గొని సుమారు రెండు గంటల పాటు పాల్గొన్నారు. అనంతరం 2,500 మందికి పండ్లు పంపిణీ చేశారు. స్థానిక గుడ్ మెన్ పేటలోని బ్లెస్సింగ్ హోమ్ వద్ద ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తట్టివర్రు రోడ్డులోని పంపుల చెరువు సమీపంలో నివాసం ఉంటున్న పేదలకు సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కే) దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వారియర్స్ షేక్ మీరా షరీఫ్, అయ్యప్ప, దివిలి సురేష్, మట్ట జగదీష్, చరణ్ తేజ్, శివ, గంట అంజి, నాగసాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని సిఎస్ఐ చర్చిలో, సత్యనారాయణపురంలో ఫుల్ గాస్పల్ చర్చి నందు అప్పికట్ల జాషువా, పెద్దకాలవ సెంటర్లోని గాస్పల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ లో పాస్టర్ సజ్జా బర్నబాస్, నాగవరపాడులోని రివైవల్ పెంతుకోస్తు మినిస్ట్రీస్, చౌదరి పేట లోని షారోను ప్రార్థనా మందిరం, మందపాడులో ఫిలదెల్ఫియా ప్రార్థనా మందిరంలో సీయోను గాస్పెల్ ఫెలోషిప్ చర్చి, పెద్ద ఎరుకపాడు లోని న్యూ లైఫ్ ప్రధాన మందిరము, బాపూజీ నగర్ లో సెయింట్ దేవదాస్ చర్చి, కార్మిక నగర్లో బైబిల్ మిషన్ సీయోను ప్రార్థనా మందిరం, నాగవరపాడులోని క్రీస్తు ప్రేమ సువార్త మందిరం, మందపాడు కొత్త కాలనీలో బెతెస్త ప్రార్థన మందిరం, పంచవటి కాలనీలో నూతన ఎరూషలేము ప్రార్థన మందిరము, పెద్ద ఎరుకపాడు ఇమ్మానుయేలు చర్చిలో బిలీవర్స్ ఫెలోషిప్, సిఎస్ఐ చర్చిలతో పాటు పట్టణంలోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

కృష్ణాజిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గుడ్లవల్లేరు: ఆదివారం అర్ధరాత్రి నుండి క్రిస్మస్ వేడుకలు మండలంలోని పలు క్రైస్తవ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఆర్సిఎం, సిబిసిఎంసి తదితర సంఘాల ఆధ్వర్యంలో సేవకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. గుడివాడ టిడిపి ఇన్చార్జి వెనిగండ్ల రాము, నియోజకవర్గ ఎమ్మెల్యే కొడాలి నాని మండలంలోని ప్రతి చర్చికి క్రిస్మస్ కేకులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. **గన్నవరం:** గన్నవరం గ్రామంలో గ్రేస్ ఫెలోషిప్ చర్చ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ గంద్రపు సురేష్‌బాబుతో కలిసి జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజెబెత్ రాణి ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. **చల్లపల్లి:** సమాజంలోపేదలకు అనునిత్యం అండగా నిలుస్తున్న ఐవిఎం సురేష్ ప్రశంసనీయులని టీడీపీ సీనియర్ నాయకులు, చల్లపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని) అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ క్రిస్మస్ సందర్భంగా చల్లపల్లి వైస్ ఎంపీపీ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, గ్రామ ప్రముఖులు బీవీకేవీ ప్రసాద్, బుల్లా కిషోర్, హరికష్ణ విచ్చేసి ఘనంగా సత్కరించారు.

పెదపారుపూడి : సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ వంటి ఏసుక్రీస్తు అమూల్య సందేశాలు ఎంతటి కర్కోటకులైనా సన్మార్గంలో నడిపిస్తాయిని రాష్ట్ర ప్రజలపై క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గుడివాడ డివిజనల్ కమాండర్ ఇంటి ఎబినేజర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైని దేవాలయంలో ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ ఇంటి పద్మావతి, కాపరి మేజర్ విజయ్ కుమార, సంఘ పెద్దలు దగాని జోసఫ్ నత్త భూషణ్ కుమార్, గూడవాటి భాస్కరరావు పాల్గొన్నారు. ఉయ్యూరు: ఉయ్యూరు ఐలో బెన్నెట్(సీబీఎం) చర్చిలో జరిగిన ప్రార్థనలో ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, రక్ష ఫౌండేషన్ చైర్పర్సన్ పడమట స్నిగ్ధ పాల్గొన్నారు. ఇమ్మానుయేల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలో ఎమ్మెలే సారథి, చర్చి ఫాదర్ డాక్టర్ జాన్ డేవిడ్, ఏజీఅంర్ఎస్ఎస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ కోటగిరిలంకలోని ఆర్సిఎం చర్చిలో చర్చి ప్రధాన విచారణ గురువు మెర్లో సురేష్ గోరుముచ్చు క్రీస్తు రాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ సందేశాన్ని అందజేశారు. దిడ్ల ప్రసాద్, కర్ర సుధాకర్, కంచర్ల ఆనంద్ తదితరులు కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** తెలుగు చర్చ్, నోబుల్ చర్చ్, హైని చర్చ్, శారదానగర్ సెంటినరీ సిబిఎం చర్చి, ఆర్‌సిఎం చర్చిలలో ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, వైసిపి జోనల్ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గాడెల్లి డేవిడ్ సామ్యూల్, థామస్ నోబుల్, జక్కుల ఆనంద్ బాబు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఇలియాస్ షా షా, చిట్టూరి యువరాజు, బురక బాలాజి, చిన్నం శేఖర్, లింగం విజయ్, వసంత కుమారి, లోగిశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం వుల్లింగపాలెం చర్చిలో 23 డివిజన్ ఇంచార్జ్ చింత చిన్ని ఆధ్వర్యంలో 200 మంది నీరు పేదలకు క్రిస్మస్ కానుక కింద మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర చేతుల మీదులుగా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది.

గూడూరు: గూడూరు మండలం గూడూరు గ్రామ మెయిన్ సెంటర్ నందు గల చర్చ్ నందు జరుగుచున్న క్రిస్మస్ వేడుకల్లో గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగామధుసూదనరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగం విజయకుమార్, డైరెక్టర్‌లు వేము ఆనంద్, ఆకూరి శ్రీను, పిహెచ్‌సి డైరెక్టర్ బత్తిన నాగ త్రినాథ్ పాల్గొన్నారు. మల్లవోలు గ్రామంలో గూడూరు మండల వైసిపి అధ్యక్షులు పెదబాబు, గ్రామ సర్పంచ్ బర్రా సాంబశివయ్య, కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ దాసరి రమేష్ పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** సమస్త మానవాళికి ప్రేమతో కూడిన కరుణతో తోటి వారిపట్లదయతో మెలగాలని క్రీస్తు భోధించిన శాంతి మార్గం ఆచరణలో చూపాలని టీడీపీ గన్నవరం ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం తిప్పనగుంటలోని ఐసీఎం చర్చి, సీఎస్ఐ చర్చిల్లో సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబుతో కలిసి ఆయన కేక్‌కట్ చేసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పనగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిల నాగేశ్వరరావు, కార్యదర్శి కాకాని నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, కార్యదర్శి పుట్టా సురేష్ పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మేడూరు, ముదిరాజ్‌పాలెం, దేవరపల్లి, మంటాడ, తాడంకి, లంకపల్లి ఇతర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పెంతుకోస్తు సంఘం వినోదరావు, పమిడిముక్కల సిబిసిఎం పాస్టర్ మాసిలమని, మేడూరు రెవరెండ్ రాజారత్నం, కృపారావు పాల్గొన్నారు. **ఘంటసాల:** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకష్ణ, యార్లగడ్డ బుజ్జీ, మత్తి శ్రీను, కొండవీటి కోటి, కొండవీటి శ్రీను, గాదె దుర్గ ప్రసాద్, కటారి నాగబాబు, మదాసు విజయ్, సీతరాంబాబు, పోతన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** మండలంలోని వివిధ గ్రామాలలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఆవుటపల్లి ఆర్సియం చర్చిలో దివ్య బలిపూజ ఆదివారం రాత్రి 12 గంటలకు నిర్వహించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: ప్రపంచానికి క్రీస్తు ప్రభోదించిన సత్యమార్గంలో నడుస్తూ సాటివారిపట్ల ప్రేమ, కరుణ, దయకలిగి ఉండాలని సర్పంచ్ కమల కిరణ్ అన్నారు. బాపులపాడు మండలం హనుమాన్ నగర్ లోని హల్లెలూయ మినిస్ట్రీస్ నందు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.చర్చిలో ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ జెడ్పిటిసి సుంకర సుభాష్ చంద్రబోస్ తో కలిసి ఆమె కట్ చేశారు.క్రిస్టమస్ పర్వదినం పురస్కరించుకుని

మాజీ జెడ్పీటీసీ సుంకర సుభాష్ చంద్రబోస్ ఏభై మందికి ఏర్పాటు చేసిన దుప్పట్లను సర్పంచ్ సరిపల్లి కమల కిరణ్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమల కిరణ్ మాట్లాడుతూ సుంకర సుభాష్ చంద్రబోస్ సమాజం పట్ల సహృద్భావ దృక్పథంతో మంచి కార్యక్రమాలు చేస్తారని ఈ క్రిస్టమస్ రోజు ఇలా దుప్పట్లు పంపిణీ చేయటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. క్రిస్టమస్ పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హల్లెలూయ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు శుభాకర్, కృష్ణా జిల్లా వైఎస్ఆర్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్ మూర్తి, వార్డు సభ్యులు తాడిసెట్టి శ్రీనివాస రావు , సంఘ పెద్దలు జాషువా, కరుటురి రవి తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలలో...

గన్నవరంలో...

మచిలీపట్నంలో...

పమిడిముక్కలలో...

పెదపారుపూడిలో...

పోటీలకు సాఫ్ట్ టెన్నిస్ జట్లు పయనం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తమిళనాడు రాష్ట్రంలోని వి.ఐ.టి.వెల్లూర్ లో ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు జరుగనున్న 17వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ బాల బాలికల జట్లు పయనమయ్యాయని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దారం దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వల్లే శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, చైర్మన్ డి.నవీన్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రీడాభివద్ధి అధికారి అజీజ్, జట్ల సభ్యులకు క్రీడా దుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర జట్లకు ఎంపికైన సభ్యుల వివరాలిలా ఉన్నాయి. బాలుర విభాగంలో ఎమ్.సుధానవ్ రవినందన్ (నెల్లూరు), ఎమ్.రేవంత్, బి.ఎమ్.ఎన్.వి.కార్తీక్, యు.శ్రీష్, పి.వి.చిన్మస్ (ఎన్టీఆర్), వై.తెజిత్ (గుంటూరు), సిహెచ్.ఎల్.వి.సందీప్ (కాకినాడ), ఎస్.యోజిత్ నాధ్ (కడప) బాలికల విభాగంలో ఏ.ఎస్.వైశాలి, ఏ.ఎస్.ఎమ్.వైష్ణవి (కష్ణా), జి.మేధ శేషసాయి, ఎ.దివ్య జ్యోతి (కాకినాడ), ఎమ్.మోక్ష (కడప), యు.శ్రీశ్వి (ఎన్టీఆర్), టి.సంహిత (అనంతపురం), జె.వి.ఎమ్.మిత్రవిందా (గుంటూరు)లు ఎంపికయ్యారు.

క్రీడల్లో రాణించాలి

జగ్గయ్యపేట: కర్నూలులో జరిగిన స్టేట్ ఛాంపియన్‌షిప్ ఈతల పోటీల్లో పట్టణంలోని క్రిస్టియన్ పేటకు చెందిన చింతపల్లి ఇస్సాకు అద్భుత ప్రతిభ కనబరిచి రజితం, కాంస్య పతకాలు సాధించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అభినందించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికోల్లాసం కలుగుతుందని, అంతేకాకుండా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల్లో కూడా తగిన ప్రాధాన్యం లభిస్తుందని వివరించారు. నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దానిలో భాగంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. కావున నియోజకవర్గ క్రీడాకారులందరూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో మంచి విజయాలు సాధించాలని కోరారు.

స్విమ్మింగ్‌లో 93 పతకాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఈ నెల 24 న డిఎస్ఎ స్విమ్మింగ్ పూల్ కర్నూలులో నిర్వహించిన 6వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్స్ పోటీలను నగర మేయర్ బి.వై.రామయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు టి.జి.వెంకటేష్ ప్రారంభించారు. ఈ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ 14 మంది మహిళలు, 18 మంది పురుషులు. మొత్తం 32 మందితో కూడిన జట్టు సాధించిన పథకాలు పసిడి పథకాలు 64, రజిత పథకాలు 21, కాంస్య పథకలు 8, మొత్తం పతకాలు 93 సాధించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మి, ఆధ్వర్యంలో, టీం మేనేజర్ అన్నం నీడి కళ్యాణ్ సారథ్యం వహించారు. స్విమ్మర్స్ అందరికీ ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, డాక్టర్ సామినేని దీపక్ కుమార్, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, చిట్యాల మోహన్‌రావు, అప్పన అయ్యప్ప, కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు, కష్ణా స్విమర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు.డి.ఎస్.పి మోటపోతుల కిషోర్ బాబు, అధ్యక్షులు పిన్నెల్లి పాండురంగారావు, పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్, అల్లి శ్రీనివాస్, చెరుకూరి రమేష్, కొల్లి మార్షల్ స్టాలిన్, గోగిశెట్టి మహేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : క్రిస్మస్ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలోని పలు చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. భవానీపురం హెచ్.బి.కాలనీలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పలు పోటీల్లో విజతలైన చిన్నారులకు పెద్దలకు బహుమతులందజేశారు. దైవజనులు పాస్టర్ పాల్, పి.పరిశుద్ధబాబు క్రీస్తు జన్మదిన సందేశం అందించారు. **గంపలగూడెం :** శాంతి ప్రదాత లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకొని మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ఏసుక్రీస్తు జన్మ ప్రాధాన్యతను, ఈ లోకానికి వచ్చిన ఉదంతాన్ని వివరించారు. ఆర్‌సిఎం, తెలుగు బాప్టిస్ట్, సిఎస్‌ఐ కపా సంఘం, తదితర అన్ని గ్రామాల్లో గల చర్చిల్లో ఈ వేడుకలు నిర్వహించారు. స్థానిక ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్ ప్రవీణ్ కుమార్ కేక్ కట్ చేశారు. **మైలవరం :** క్రిస్మస్ వేడుకలను మైలవరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజాపేటలోని ఎల్ఇఎఫ్ చర్చిలో నిర్వహించిన ప్రార్ధనల్లో మాజీ మంత్రి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. చిన్నారులే క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వెల్వెడం గ్రామంలోని మెట్రోపాలిటన్ చర్చి పాస్టర్ ఎస్.మనిషి ఆధ్వర్యంలో వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేశారు. తోలుకోడు గ్రామంలో పాస్టర్ పరంజ్యోతి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వికలాంగులకు మూడు చక్రాల సైకిల్‌లు అందజేశారు. **జగ్గయ్యపేట:** క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని షేర్ మహమ్మద్ పేట, మల్కాపురం, గండ్రాయి, రామచంద్రుని పేట, అనుమంచిపల్లి, బండిపాలెం, చిల్లకల్లు, ముక్త్యాల, జయంతిపురం, వేదాద్రి, బూదవాడ తదితర గ్రామాల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిలు అందంగా అలంకరించి సోమవారం తెల్లవారుజాము నుండి క్రిస్టమస్ ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో పాస్టర్లు, ఫాదర్లు క్రిస్మస్ యొక్క సందేశాన్ని ఇచ్చి కేకులు కట్ చేసి పంచారు. క్రిస్మస్ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని క్రిస్టియన్ పేటలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు పశువుల పాకలను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సందర్శించి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 26వ వార్డు కౌన్సిలర్ పాకలపాటి సుందరమ్మ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల పాక వద్ద కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరపుపాడు తండా సమీపంలో ఆమోద ఇండస్ట్రీస్ స్పాంజ్ ఐరన్ ఇండస్ట్రీస్‌లో ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ఉప్పుతోళ్ల కొండలరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ఈ విధంగా అభివృద్ధి చెందారని తెలిపారు. ఆ క్రీస్తు ఆశీస్సులు మరింత ఉండాలని కోరారు. **అజిత్ సింగ్ నగర్ :** సింగ్ నగర్ శాంతినగర్ కండ్రిక ప్రకాష్ నగర్ తదితర చర్చలలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగనగర్ ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్ గడ్డం జోజి ఆధ్వర్యంలో అర్ధరాత్రి ప్రార్ధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పశువుల తొట్టె రూపాన్ని క్రైస్తవులందరూ బాల యేసుని ఆరాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ సంఘ పెద్దలు క్రైస్తవులు పాల్గొన్నారు. **వత్సవాయి :** మండలంలోని మంగోళ్ళు, వత్సవాయి, పోలంపల్లి, భీమవరం, మక్కపేట, తదితర గ్రామాల్లో ఆర్.సి.యం, సిఎస్ఐ, హెబ్రోన్, ఐపీసీసీ, ఐపీసీ క్రీస్తు దేవాలయం, సెవెంత్ డే, తదితర చర్చిలో కస్టమర్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున క్రైస్తవులు ప్రార్ధనలు చేపట్టారు. పాటలు వాక్యాలతో నిమగ్నం అయ్యారు. పాస్టర్లు కరిచే ఆనందరావు, ఫ్రాన్సిస్, ఆదాం, దేవ సహాయం పాస్టర్ ఎస్.ప్రశాంత్, ఎస్తేర్ రాణి పాల్గొన్నారు. **కంచికచర్ల :** క్రిస్టమస్ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండలంలోని పలు ఆర్‌సిఎం, సిఎస్‌ఐ చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. చెవిటికల్లు రోడ్డులో గల ఆర్‌సిఎం చర్చిలో మహిళలు, క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జాగారం చేశారు. సియస్‌ఐ పెంతెకోస్థు చర్చల్లో ప్రార్ధనలు, అన్నదానం నిర్వహించారు. గండేపల్లి, గొట్టుముక్కల, కొత్తపేట, గ్రామాల్లో చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. **నందిగామ :** ఆర్‌సిఎం, సిఎస్‌ఐ డీనరీ చర్చి రాఘవాపురం, నందిగామ సిఎస్‌ఐ చర్చి, బేతేలు చర్చి, షాలేము, యెహోవా తదితర చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. విద్యుత్ దీపాకాంతులతో చర్చిలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నందిగామ నియోజకవర్గ ప్రజలకు నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పాత బైపాస్ రోడ్‌లో గల షాలేము ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకల్లో శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **నందిగామ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో జనసేన పార్టీ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనాసాగరం నుండి హనుమంతుపాలెం వరకు భారీగా బైక్‌ర్యాలీ నిర్వహించారు.

కంచికచర్లలో

నందిగామలో

విజయవాడ హెచ్ బి కాలనీలో

వన్‌టౌన్ సిఎస్ఐ చర్చిలో

గంపలగూడెంలో

మైలవరంలో

జగ్గయ్యపేట

సింగ్‌నగర్‌లో

వత్సవాయిలో

27 నుండి టెన్నిస్ టోర్నమెంట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వర్శిటీ రిజిస్ట్రార్ డా.పి.వీర బ్రహ్మాచారి తెలిపారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ మండలంలోని సుమారు 56 విశ్వ విద్యాలయాల జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. 27వ తేదీ ఉదయం 10 గంటలకు వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.జ్ఞాన మణి అధ్యక్షతన ప్రొ.కె.హేమచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. 30వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ముగింపు కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటికే 5 విశ్వ విద్యాలయాల జట్లు నగరానికి చేరుకున్నాయని బ్రహ్మాచారి వివరించారు. మ్యాచ్ల నిర్వహణకు 6 టెన్నిస్ కోర్టులను సిద్ధం చేసినట్లు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణకు ఆంధ్ర లయోల కళాశాల యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని, యూనివర్సిటీ తరపున కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 27న 20మ్యాచ్లు, 28న 24 మ్యాచ్లు, 29న 8 మ్యాచ్లు, 30న సెమీ ఫైనల్స్, ఫైనల్స్ జరుగుతాయన్నారు. మ్యాచ్లు ప్రతిరోజు ఉదయం 7గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. కృష్ణా విశ్వ విద్యాలయం ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టోర్నీ లేదా అఖిల భారత అంతర విశ్వ విద్యాలయాల టోర్నీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డా.జి.ఏ.పి.కిషోర్, కృష్ణా విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.జె.నవీన లావణ్య లత, అకాడమిక్ ఆఫీసర్ (ఫీజికల్ ఎడ్యుకేషన్) డా.ఎన్.శ్రీనివాసరావు, కన్వీనర్ డా.జె.వి.నాగేంద్రప్రసాద్, వైస్సార్ హెల్త్ వర్శిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.ఈ.త్రిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరబ్రహ్మాచారి

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.